



19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 16 డిసెంబర్ 2025


## ఎం.ఎస్. అగర్వాల్ పరిశ్రమలో...

# భారీ పేలుడు

**తూప్రాన్, మేజర్ న్యూస్:-** మనోహరాబాద్ మండలంలోని రంగాయపల్లి సమీపంలో ఉన్న ఎం ఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో సోమవారం భారీ పేలుడు సంభవించింది. ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో సోమవారం ఒక్కసారిగా భారీ శబ్దంతో బాయిలర్ పేలి, భారీగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో అనుసర్ విశ్వకర్మ (37) అనే కార్మికుడు మృతి చెందగా, బీహార్ కు చెందిన రాజేష్ పండేతో పాటు మరొక కార్మికుడు గాయపడ్డట్టు సమాచారం. గాయపడ్డ క్షతగాత్రులు ఇద్దరు చావు బ్రతుకుల మధ్య




మిగతా 2 లో..

## జాతీయ రహదారి పక్కన చెత్తకుప్పలు తొలగింపు

### సూర్య కథనానికి స్పందన


జాతీయ రహదారి పక్కనే చెత్త కుప్పలు...

డ్రైనేజీ అస్తవ్యస్తం

**కొండాపూర్ మెజర్ న్యూస్** జాతీయ రహదారి పక్కనే చెత్తకుప్పలు, డ్రైనేజీ అస్తవ్యస్తం అనే శీర్షిక సూర్య దినపత్రిక ప్రచురించిన కథనానికి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించారు. సమస్యలే లక్ష్యంగా సూర్య దినపత్రికలో వచ్చిన వార్త ప్రభావంతో సోమవారం నేషనల్ హైవే పక్కన ఉన్న చెత్తకుప్పలను ట్రాక్టర్, జేసీబీ సహాయంతో పూర్తిగా తొలగించారు. ఎక్కడెక్కడ మురికినీటి నిల్వలు ఉన్నాయో గుర్తించి జేసీబీ ద్వారా తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేపట్టిన ఈ పనులు వేగంగా పూర్తి కావడంపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు

మిగతా 2 లో..

## పంచాయతీ పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకోరా?




### మల్కాపూర్‌లో కోట్ల విలువైన భూమిపై అనుమానాలు

మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ మల్కాపూర్ పంచాయతీకి చెందిన పార్కు స్థలం ఇప్పటివరకు స్వాధీనం కాకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నేషనల్ హైవే పక్కన ఉన్న సర్వే నంబర్ 183లో గల ఒక ఎకరం 29 గుంటల భూమిని వెంచర్‌గా అభివృద్ధి చేశారు. అందులో నిబంధనల ప్రకారం

మిగతా 2 లో..

## ర్యాండమైజేషన్ ద్వారా మూడవ విడత పోలింగ్ సిబ్బంది కేటాయింపు.

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి.....**



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడతలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి సమక్షంలో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన

మిగతా 2 లో..

## శత శాతం ఓటింగ్లో...

# ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలి

**గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ శాతం లో రాష్ట్రంలో 05 స్థానంలో మెదక్ జిల్లా**

**మొదటి విడతలో 88.56% రెండో విడత 88.80 %**

**మూడో విడత పోలింగ్ లో మెదక్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి**

**ఈ నెల 17 వ తేదీన మూడవ విడత పోలింగ్.**

**సమన్వయము తో నిర్వహించండి.**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్.**

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....** శత శాతం ఓటింగ్లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని, గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ శాతంలో రాష్ట్రంలో 05 స్థానంలో మెదక్ జిల్లా ఉందని, మూడో విడత ఎన్నికలలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని



మిగతా 2 లో..

## ప్రశాంత వాతావరణంలో మూడో విడత పంచాయతీ ఎన్నికలు.



5 లో..

## ఎం.ఎస్. అగర్వాల్ పరిశ్రమలో...

# భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి..)

కొట్టుమిట్టాడుతున్నారు. సంఘటన జరిగిన వెంటనే పరిశ్రమ యాజమాన్యాలు వెంటనే అక్కడనుండి పరారయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే ఒక ఆర్డీవో జయచంద్ర రెడ్డి పరిస్థితిని సమీక్షించారు. పరిశ్రమ ఎదుట, గ్రామస్తులు, కార్మికులు సుమారు నాలుగు, ఐదు గంటల పాటు ఆందోళన నిర్వహించారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులు భారీగా మోహరించారు. ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా, సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్న అనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి ప్రమాదకర పరిశ్రమలు, గ్రామానికి ఆనుకోవడం ప్రమాదకరమని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదకర పరిశ్రమలను, ఇక్కడి నుండి వెంటనే తరలించి సుదూర ప్రాంతాలకు తరలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కార్మికుల, గ్రామస్తుల ఆందోళనతో పరిశ్రమ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ ప్రాణాలకు ఎక్కడ ముప్పు కలుగుతుందో అని, స్థానికులు తీవ్ర భయాందోళన గురవుతున్నారు.

## పంచాయతీ పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకోరా?

(మొదటి పేజీ తరువాయి..)

కేటాయించాల్సిన 10 శాతం పార్కు స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించి, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ అంశంపై గత ఆగస్టు 6న సూర్య దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దానికి స్పందించిన జిల్లా పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆగస్టు 22న మరోసారి స్థలాన్ని పరిశీలించిన అధికారులు, ఆ భూమి గ్రామపంచాయతీకి చెందినదేనని నిర్ధారిస్తూ బోర్డు ఏర్పాటు చేసి వెళ్లారు. పంచాయతీ స్థలాన్ని అధికారికంగా స్వాధీనం చేసుకున్నారా లేదా అనే విషయంలో స్పష్టత లేకపోవడం గమనార్హం. ప్రైవేటు వ్యక్తులు నిర్మించిన ప్రహరీ గోడను ఇప్పటివరకు తొలగించకపోవడంతో, ఆ స్థలం వాస్తవంగా పంచాయతీ ఆధీనంలో ఉందా అనే సందేహాలు కొనసాగుతున్నాయి.ఓపెన్ మార్కెట్ ప్రకారం ఈ భూమి విలువ కోట్ల రూపాయల్లో ఉంటుందని తెలుస్తోంది. ఇంత విలువైన ప్రజా ఆస్తిపై స్పష్టమైన చర్యలు లేకపోవడం ప్రజల్లో అనుమానం కలిగిస్తోంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, గ్రామపంచాయతీకి చెందిన పార్కు స్థలాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకొని, ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## శత శాతం ఓటింగ్లో...

# ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలందరకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో కలెక్టర్ మాట్లాడుతూ మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతం గా నిర్వహించినట్లే.. మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేసి పూర్తి చేయాలనీ. అన్నారు.ఈ నెల 17 వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరిగే మండలాల్లో... నర్సాపూర్, చిలిపిచేడ్, కౌడిపల్లి, కొల్చారం శివంపేట్, వెల్దుర్తి, మాసాయిపేట్.మండలాల్లో అత్యధికంగా ప్రజలు పాల్గొని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు.మొదటి విడతగా మొదటి విడతలో 88.56% రెండో విడత 88.80 % కలెక్టర్ నమోదయిందని వివరించారు

## బీజేపీ అభ్యర్థులకు అభినందనలు తెలిపిన.........

# బీజేపీ జిల్లా అధ్యక్షులు...... బైరీ శంకర్ ముదిరాజ్...

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......



మొదటి, రెండవ విడత స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ లుగా విజయం సాధించిన బిజెపి అభ్యర్థులకు జిల్లా అధ్యక్షుడు బైరీ శంకర్ ముదిరాజ్ సోమవారం రోజున జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అభినందనలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పనితీరును ప్రశంసిస్తూ ప్రజలు బిజెపి అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ ప్రభుత్వం పై ఎవరెన్ని అసత్య ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మరని తెలిపారు.జిల్లాలో పార్టీ పటిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.జిల్లాలోనీ కొండాపూర్ గ్రామ సర్పంచ్ గా జిగిరి అమర్ ,అందే గ్రామ సర్పంచ్ గా యాదగిరి ముదిరాజ్ , మిరుదొడ్డి మండల కేంద్రం సర్పంచ్ గా దేవరాజ్ ,మల్లుపల్లి గ్రామ సర్పంచ్ గా కనకరాజు , పెద్ద గుండవెల్లి సర్పంచ్ గా సల్మాన్ రాజు ,రామక్కపేట్ గ్రామ సర్పంచ్ గా డాక్టర్ విటోబా ,శిలాజి నగర్ గ్రామ సర్పంచ్ గా సంతోష్ ,వరదరాజు పల్లి గ్రామ సర్పంచ్ గా గోపాల్ రెడ్డి , మోతే గ్రామ సర్పంచ్ గా మండి శ్రీనివాస్ గౌడ్ ,బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ గా మాధవనేని భాను ప్రసాద్ ,చిన్న నిజాంపేట్ గ్రామ సర్పంచ్ గా మహేష్ ,రుద్రారం గ్రామ ఉపసర్పంచ్ గా పాలమాకుల రమేష్ , తడకపల్లి గ్రామ సర్పంచ్ గా తొడెంకల వెంకట్ ముదిరాజ్ , నాంచార్ పల్లి గ్రామ సర్పంచ్ గా పురమాండ్ల నరసింహారెడ్డి,సందులాపూర్ గ్రామ సర్పంచ్ గా సురగొని శేఖర్ గౌడ్, అనంతసాగర్ గ్రామ సర్పంచ్ గా బోనగిరి బాగులు ,పెద్ద శివనూర్ గ్రామ సర్పంచ్ గా ఎర్ర నరసింహులు ,ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ గా కుమ్మరి సత్యనారాయణ ,పోలంపల్లి గ్రామ సర్పంచ్ గా కొండి రాజ్యలక్ష్మీ, గుణకాలపల్లి గ్రామ సర్పంచ్ గా మధుసూదన్ రెడ్డి , ముప్పిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా కే .రాజ నర్సింహులు ,జీడిపల్లి గ్రామ సర్పంచ్ గా నర్సు గారి కృష్ణ ముదిరాజ్ గెలుపొందినట్లు ఆయన తెలిపారు.

## జాతీయ రహదారి పక్కన చెత్తకుప్పలు తొలగింపు

(మొదటి పేజీ తరువాయి..)

స్పందించి సమస్యలను పరిష్కరించడంతో ప్రజలు సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కారానికి దారి తీస్తున్న సూర్య దినపత్రిక పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు.

## ర్యాండమైజేషన్ ద్వారా మూడవ విడత పోలింగ్ సిబ్బంది కేటాయింపు.

(మొదటి పేజీ తరువాయి..)

వాటిని మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు.అదేవిధంగా మైక్రో అబ్జర్వర్ల నుర్యాండమేషన్ ద్వారా కేటాయించారు.ఈ ప్రక్రియలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ , మ్యాన్ పవర్ నోడల్ అధికారి, డిఇఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం.....



కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని మాజీ ఎఫ్ ఢీ సీ చైర్మన్ వంటెరు ప్రతాప్ రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండలంలో కుకునూరుపల్లి, తిప్పారం, మాత్ పల్లి లకుడారం, చిన్న కిష్టాపూర్ గ్రామలలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థలకు మద్దతుగా ప్రచారాం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల కరెంటు ఉండేదని, ఈ ప్రభుత్వంలో రైతుకు మళ్లి కరెంటు కష్టాలు ప్రారంభమయ్యాయి అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులకు భరోసాగా సర్పంచుగా గెలిపించాలన్నారు. సర్పంచుగా గెలిపిస్తే.. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడవచ్చని తెలిపారు.

## గ్రామాభివృద్ధికి తోడ్పాటు నందిస్తా

### -కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నీ గెలిపించిన బచ్చాయిపల్లి గ్రామ అభివృద్ధికి తోడ్పాటుఅందిస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం రూరల్ మండలంలోని బచ్చాయిపల్లి నూతన గ్రామపంచాయతీ మొట్టమొదటి సర్పంచ్ గా ఎన్నికైన దుర్గం ప్రేమ లత సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో హరికృష్ణను కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బచ్చాయి పల్లి గ్రామం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిందని, ఆ గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. సర్పంచ్ ప్రేమలత మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని వమ్ము చేయనని నా ప్రతి అడుగు గ్రామ అభివృద్ధి కొరకు వేస్తానని తెలిపారు.



# కెసిఆర్ ని విమర్శించే స్థాయి కొమ్మూరికి లేదు.....






**మద్దూరు/మేజర్ న్యూస్...**

కెసిఆర్ ని విమర్శించే స్థాయి కొమ్మూరికి లేదని ఉమ్మడి మద్దూరు మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మద్దూరు మండలంలోని నర్సాయ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శనిగారం సత్యనారాయణ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాపరెడ్డి ని ప్రజాప్రతినిధిగా పలుమార్లు గెలిపించింది బిఆర్ఎస్ పార్టీ అని పార్టీ ఇచ్చిన పదవులతోనే తప్ప తాను ఎన్ని పార్టీలు తిరిగిన ప్రజా ప్రతినిధిగా ఏ పదవి దక్కించుకోలేదని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉండి గ్రామానికి ఎలాంటి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని పెద్దవా చేశారు. తాను పుట్టిన నర్సాయపల్లి గ్రామంలో తనకు కనీస ప్రాథమిక ఓటు హక్కు కూడా లేదని తాను గ్రామానికి ఏ ముఖం పెట్టుకొని వచ్చి గ్రామ ప్రజలను ఓటు వేయమని అడుగుతారని తాను ప్రశ్నించారు. గ్రామం బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలోని సిసి రోడ్లు, మురుగు కాలువలు వంటి మౌలిక వసతులు సమకూరినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శనిగారం సత్యనారాయణ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బద్దిపడగ లలిత కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటి యాదగిరి, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు పోతుగంటి రవీందర్, నాయకులు మంతెన బాల్ రెడ్డి, చింతల ఎల్లయ్య, చల్ల హనుమంత రెడ్డి, చల్ల ఉపేందర్ రెడ్డి, సతీష్, శ్రీనివాస్ భరత్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు.......

## పోలీస్ కమీషనర్....విజయ్ కుమార్...



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్...**

జిల్లాలో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు అక్కన్నపేట, చేర్యాల, దూల్మిట్ట, హుస్నాబాద్, కోహెడ, కొమరవెల్లి, కొండపాక, కుకునూరుపల్లి, మద్దూర్ మండలాల్లో ఈ నెల 17 న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడ%శీ% జరిగిందని పోలీస్ కమీషనర్ విజయ్ కుమార్ సోమవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో 163 (144 సెక్షన్ ) అమల్లో ఉన్నందున ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదన్నారు. ఈ నెల 15 న సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ అభ్యర్థికి లేదా వారి పక్షాన ఒక్క బూత్‌ను మాత్రమే 200 మీటర్ల పరిధికి వెలుపల ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి బూత్‌కు ఒక టేబుల్ మరియు రెండు కుర్చీలు మాత్రమే అనుమతించబడతాయనీ ,వాతావరణ పరిస్థితుల నుండి రక్షించుకోవడానికి గొడుగు లేదా టర్పాలిన్ ముక్కను ఉపయోగించవచ్చన్నారు. బూత్‌ను టెంట్లు లేదా ఇతర మార్గాల ద్వారా మూసివేయడానికి వీలులేదన్నారు.బూత్‌ల ఏర్పాటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు. స్థానిక అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. బూత్ లో ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు లేదా గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండకూడదన్నారు. తెల్ల కాగితంపై మాత్రమే ముద్రించాలన్నారు.పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధి లోపల పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధమని అన్నారు.పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల, ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లే మార్గంలో లేదా దానికి సంబంధించిన వీధుల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించకూడదన్నారు. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల దూరం లోపల ఎలాంటి బూత్‌లను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదన్నారు. ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్‌లు, వైర్‌లెస్ సెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడానికి లేదా తమ వద్ద ఉంచుకోవడానికి అనుమతి లేదన్నారు.ఎన్నికల భద్రత దృష్ట్యా, మద్యం దుకాణాలు (వైన్ షాపులు) డిసెంబర్ 15 సాయంత్రం 05:00 గంటల నుండి డిసెంబర్ 18 ఉదయం 10:00 గంటల వరకు పూర్తిగా మూసి ఉంచాలన్నారు.ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేసినా, నిల్వ చేసినా లేదా తమ వద్ద ఉంచుకున్నా , వారిపై కేసులు నమోదు చేయబడుతుందన్నారు. ఓటర్లు పోలింగ్ కేంద్రం లోపలికి గుర్తింపు కార్డ్ ( ఓటర్ కార్డు, ఆధార్ కార్డు etc..) మాత్రమే అనుమతిం చబడుతుందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సిరా (ఇంక్), వాటర్ బాటిళ్లు, కత్తులు లేదా భద్రతా సిబ్బంది అనుమానించే ఇతర ఎలాంటి వస్తువులను కూడా తమ వెంట తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు.పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాలలో స్థానికేతరులు లేదా బయటి వ్యక్తులు ఎవరూ ఉండరాదన్నారు.ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే, ఎక్కడా గుమిగూడకుండా తమ నివాసాలకు తిరిగి వెళ్లాలన్నారు.పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రదర్శనలు నిర్వహించడానికి అనుమతి లేదన్నారు. నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు నిర్వహించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేయబడుతుందన్నారు.ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ల

# క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన కలెక్టర్



చేర్యాల మండలంలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను జిల్లా కలెక్టర్ హైమావతి పరిశీలించారు. చేర్యాల మండలం గుర్జకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, వేచరేణి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కడవేర్గు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగపురి పాఠశాలలను ఆమె సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను సూచించారు.

# ఆదరిస్తే ఐదేళ్లు గ్రామానికి సేవకుడిగా ఉంటా....



**మద్దూరు/మేజర్ న్యూస్...**

ఆదరిస్తే ఐదు సంవత్సరాల పాటు గ్రామానికి సేవకుడిగా ఉంటానని బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాసర్ల రేణుక కనకరాజు అన్నారు. సందర్భంగా నేడు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాసర్ల రేణుక కనకరాజు సోమవారం ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును రింగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి........

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



ఈనెల 17 న జిల్లాలోని అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ, ధూళ్మిట్ట, మద్దూర్, చేర్యాల, కొమురవెల్లి, కొండపాక , కుకునూరుపల్లి మండలాల పరిధిలోని గ్రామాలలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల 3వ విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సంబంధిత 09 మండలాలలోని గ్రామాల పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి హైమావతి సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరియు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అవకాశాన్ని ఆయా మండలాల్లోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని 17 న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

## కమిషనర్ ను కోరిన కాజిపల్లి గ్రామస్తులు





**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజీపల్లి జిఎంఆర్ కాలనీ, గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ ఆధ్వర్యంలో మాజీ ప్రజా ప్రతినిధులు సోమవారం గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఇప్పటికే మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కలిసి విన్నవించగా ఆయన జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడగా అధికారులు గ్రామంలో పర్యటించారు. భూగర్భ నీటి సంపు నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని ఇందుకోసం సి ఎస్ ఆర్ నిధులతో నిధులతో తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం అయితే జిఎంఆర్ కాలనీ లో నివసించే పేద ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ దండే, కొండా శ్రీనివాస్, నాగరాజు, కే .రామ్ చందర్, ఆనంద్ బాబు, కొండరాజు, సతీష్, జగన్, ఆర్కే ఫౌండేషన్ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు, పెద్దలు పాల్గొన్నారు.

***ఆలయాల నిర్మాణానికి వినతి***

కాజిపల్లి జిఎంఆర్ కాలనీలో, గ్రామంలో ఆలయాల నిర్మాణానికి అధికారులు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్థానిక నాయకులు జిన్నారం తాసిల్దార్ దేవదాసును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ ,మాజీ సర్పంచులు జనార్ధన్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అశీర్వాదించారు..! సేవకునిగా పనిచేస్తా..!

## ప్రజా తీర్పు గౌరవిస్తా.. అందుబాటులో ఉంటా.!
## గ్రామ సర్పంచ్ గా గోవర్ధన్ రెడ్డి ఘన విజయం



**జహీరాబాద్, మేజర్ న్యూస్.**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని రాయిపల్లి (డి) గ్రామ సర్పంచ్ గంగారం గోవర్ధన్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఈ విజయం అనంతరం ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తమకు 5 సంవత్సరాల పాటు గ్రామానికి సేవ చేసేందుకు అవకాశం కల్పించిన గ్రామ ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టమని, గ్రామస్థులతో కలిసి ప్రతి ఒక్కరం సేవ భావంతో కలిసి మెలసి ఉండాలని మీ ముందుకు మీ బిడ్డగా గ్రామ సర్పంచ్ గా ఆవకాశం కల్పించి నందుకు సైనికుడిగా పని చేస్తానని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మాజీ మంత్రి హరీష్ రావుల సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. విజయం సాధించిన వార్డు సభ్యులు గొల్ల మోహన్, అయిదాల నిరంజన్, మంద శ్రీశైలం, మాణేమ్మ, స్వామిదాస్, నిర్మలమ్మ, శాంతి కుమారిలు బిఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏసురత్నం, పార్టీ సీనియర్ నాయకులు చిరంజీవి రెడ్డి, విఠల్ రెడ్డి, విజయ్ కుమార్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ చాకలి రవి కుమార్, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, బి. సంజీవరెడ్డి, ఎం. రాజశేఖర్, వేణుగోపాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, గొల్ల రాజు, మంద ప్రభు పాటిల్, గొల్ల బలవంత్, బి. మోహన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా.....

**మద్దూర్/దూళ్మిట్ట మేజర్ న్యూస్...**



ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని దూళ్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి చొప్పరి సాగర్ అన్నారు. సోమవారం జాలపల్లి గ్రామంలో తన కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. నేడు జరిగే ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి చొప్పరి సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్......చెరుకు శ్రీనివాస్ రెడ్డి....

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్......**



మండల పరిధిలోని లక్ష్మీ నగర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన వజ్జపల్లి స్వప్న రాజు ,ఉప సర్పంచ్ ఆకుల భావన , వార్డు మెంబర్ వినీత్ రావును సోమవారం రోజున దుబ్బాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీ నగర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పని చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చెన్నై భూపాల్ గౌడ్, కనకారెడ్డి, రాజిరెడ్డి, ప్రశాంత్, ఆకుల రాజు, తిప్పారం రాములు, ఆగురం లక్ష్మారెడ్డి, మత్తయ్యతో పాటు గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**

గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం కుకునూరుపల్లి మండలంలోని కుకునూరుపల్లి ,తిప్పారం గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఇండ్ల లలిత కనకయ్య ముదిరాజ్,కోగూరి కిష్టారెడ్డి లకు మద్దతు గా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలను అభివృద్ధి పాటు పడుదామని పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేర్చామని తెలిపారు.



# ఒట్టేసి చెబుతున్నమన్నా.. నీకు ఓటేసి గెలిపించుకుంటాం..

## అత్నూర్ గ్రామ స్వతంత్ర అభ్యర్థికి పెరుగుతున్న ఆధరణ

## జోరుగా ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ప్రభావతి బాయి శివాజీ రావు పటేల్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని అత్నూర్ గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి శివాజీ రావుపటేల్ ను ఓడించేందుకు గుంపుగట్టి వస్తున్నారు.. కాని గ్రామస్తుల మాటల్లో.. మాత్రం ఒట్టేసి చెబుతున్నామన్న.. నీకు ఓటేసి గెలిపించుకుంటామని భరోసా ఇవ్వడంతో ప్రభావతిబాయి శివాజీ రావుపటేల్ గెలుపు ఖాయంగా కనిపిస్తున్నది. గ్రామంలో గ్రామస్తులు ఆదరణ చూసి బరిలో నిలిచిన అభ్యర్థులకు నిద్ర పట్టడం లేదని స్వతంత్ర అభ్యర్థి ప్రభావతి బాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తాను గెలువబోతున్నానని తెలిసి ఇతర పార్టీలు (అభ్యర్థులు ) గుంపుగట్టి వస్తున్నారు.. కాని తన గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. గతంలో జడ్పీటీసీగా చేసిన సమయంలో మండలంలోని ఎన్నో అభివృద్ధి పనులుచేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అందుకు ఇప్పుడు సర్పంచ్ ఎన్నికల్లో తన స్వంత గ్రామమైన అత్నూర్ గ్రామంలో అభివృద్ధి ఎలా ఉంటుందో మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తానని , అందుకు తనకు వచ్చిన బ్యాట్ గుర్తుకు ఓటు అత్యధిక మెజార్టీతో గెలుపించాలని ఎన్నికల ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు.





# డివిజన్ల పెంపు అంశంపై కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన.... ఎమ్మెల్సీ అంజిరెడ్డి

## పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ల పెంపుపై వినతి....



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని జిహెచ్ఎంసి డివిజన్ల విభజన ప్రక్రియను పెంచాలని జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మండల నాయకులు,ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ... పెరుగుతున్న జనాభా విస్తరిస్తున్న కాలనీలదృష్ట డివిజన్ల పెంపు అవసరమని ఆయన పేర్కొన్నారు. పరిపాలన సౌలభ్యం సేవల వేగవంతానికి నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. పౌర సమస్యల పరిష్కారంలో ఆలస్యం నివారించేందుకు కొత్త డివిజన్లో అవసరమని ఆయన తెలిపారు. డివిజన్ల పెంపుపై సానుకూలంగా స్పందించిన జిహెచ్ఎంసి కమిషనర్ అని అన్నారు.అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి, రాష్ట్ర నాయకులు అదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్, మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్, ఆనంద్ కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# యువ నాయకత్వానికి ఎమ్మెల్యే అభినందనలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో అనంతసాగర్ గ్రామంలో కిరణ్ యువ నాయకులు వార్డ్ మెంబర్‌గా గెలుపొందిన సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో యువత పాత్ర కీలకమని, గ్రామానికి ఇచ్చిన హామీలను నెరవేర్చినప్పుడే ప్రజాస్వామ్యానికి న్యాయం చేసినట్లవుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చింత సాయి జలీల్ పాల్గొన్నారు

# మంత్రిని కలిసిన నూతన సర్పంచ్

**మునిపల్లి, మేజర్ న్యూస్ :**



ఇటీవల జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలలో చిన్నచెల్మేడ గ్రామ సర్పంచ్ కా గెలుపొందిన రుద్ర గాయత్రి కృష్ణ రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామస్థులతో కలిసి పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా అండగా ఉంటు గ్రామ ప్రజలను సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాభివృద్ధికి తమ సహయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ ఉసేన్నగారి , రాములు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రుద్ర కృష్ణ, వార్డు మెంబర్లు, పెద్ది వీరన్న, మాటూరి జ్యోతి,లక్ష్మి, వీరయ్య స్వామి, దేవమ్మ, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో మూడో విడత పంచాయతీ ఎన్నికలు.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.**

.గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.సోమవారంశివంపేట్ మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు.గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ పరిశీలించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందిందా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఉద్యోగుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు

# లింగుపల్లి లో అత్యధిక పోలింగ్ శాతం......

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్......**

రెండవ విడతలో బాగంగా ఆదివారం జరిగిన స్థానిక ఎన్నికల్లో మండల పరిధిలోని లింగుపల్లిలో అత్యధిక పోలింగ్ శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.మండలంలోని ఆయా గ్రామాల్లో నమోదైన పోలింగ్ ఐన వివరాలు అందే లో 1929 ఓట్లకు గాను 86.68 % , అల్వాల లో 2516 ఓట్లకు గాను 87.36 % , చెప్యాల లో 3013 ఓట్లకు గాను 85.63% ,ధర్మారం లో 1135 ఓట్లకు గాను 91.98% , కాసులాబాద్ లో 1583 ఓట్లకు గాను 86.36% ,కొండాపూర్ లో 1285 ఓట్లకు గాను 88.72% , లక్ష్మీనగర్ లో 850 ఓట్లకు గాను 91.06% , లింగుపల్లి లో 315 ఓట్లకు గాను 95.56% ,మల్లుపల్లి లో 1547 ఓట్లకు గాను 89.92% ,మిరుదొడ్డి లో 4502 ఓట్లకు గాను 84.72% , మండల పరిధిలోని మొత్తం ఓటర్లు 18675 ఉండగా 87.18% నమోదైనట్లు అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు.

# శరవేగంగా అభివృద్ధి పనులు

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
## మాదారంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామంలో 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న యుజిడి పనులకు సోమవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గ్రామ మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, రాజు గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, డిఈ నరసింహ రాజు, సీనియర్ నాయకులు, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు .

## కార్మిక ఉద్యమానికి బలం చేకూర్చిన సిఐటియు జెండా ఆవిష్కరణ....

### కార్మిక హక్కుల కోసం పార్కర్ పరిశ్రమ వద్ద సిఐటియు జెండా ఎగరవేత....
### సిఐటియు జిల్లా కోశాధికారి కె. రాజయ్య...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**
సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా సోమవారం పటాన్చెరు పారిశ్రామికవాడలోని పార్కర్ పరిశ్రమ వద్ద సిఐటియు జెండా ఆవిష్కరించిన కే రాజయ్య. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి రాజయ్య మాట్లాడుతూ... పార్కర్ పరిశ్రమ వద్ద సిఐటియు జెండా ఘనంగా ఎగరవేశాం అని అన్నారు. కార్మిక చట్టాల అమలుపై యాజమాన్యం దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిశ్రమలు కార్మికులకు న్యాయం కల్పించాలన్న డిమాండ్. కార్మికుల హక్కుల పరిరక్షనే సిఐటియు ప్రధాన లక్ష్యం అని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక చర్యలు ఉధృతం అయ్యాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ పోచయ్య నాయకులు శ్రీనివాస్ రాఘవేంద్ర సాయిలు తదిత కార్మికులు పాల్గొన్నారు.



## మేడికుంద గ్రామ సర్పంచ్ గా నాలచెరు చంద్రకళ కచూరావు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని మేడికుంద గ్రామ సర్పంచ్ గా ఘనంగా విజయం సాధించారు 189 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం విశేషం నాకు ఓటేసి గెలిపించిన మేడికుంద గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్షమని స్పష్టం చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి పూర్తి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని వారు తెలిపారు

## వీరేశైవ (లింగయత్) సర్పంచుల ఘన విజయం

**సంగారెడ్డి మేజర్ న్యూస్:**



సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వీరేశైవ (లింగయత్) సమాజానికి చెందిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో పలువురు అభ్యర్థులు ప్రజల విశ్వాసాన్ని చూరగొని సర్పంచులుగా ఎన్నికయ్యారు. ఈ ఫలితాలు జిల్లాలో వీరేశైవ సమాజ ఐక్యతను, ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని చాటుతున్నాయని జిల్లా సమాజ అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు తెలిపారు. గెలుపొందిన సర్పంచులకు 21 వ తారీకు తర్వాత వీరశైవ జిల్లా సమాజం కమిటీ పక్షాన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

### జిన్నారం మాజీ జెడ్పిటిసి కులన్ బాల్ రెడ్డి
### రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్తకు 50000 వేల ఆర్థిక సహాయం



**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి గ్రామంలో నివసించే టిఆర్ఎస్ కార్యకర్త రమణయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. చికిత్స అనంతరం ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చాడని తెలుసుకున్న జిన్నారం మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి సోమవారం స్థానిక నాయకులు కార్యకర్తలతో ఇంటికెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని భరోసానిస్తూ కార్యకర్త రమణయ్యకు 50,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సత్యనారాయణ, నవీన్ కుమార్, నరసింహ, మాజీ ఎంపీటీసీ భార్గవ్, నాయకులు గణేష్, సమీర్, సురేష్, నరేష్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జంగంపేట రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**జిన్నారం మేజర్ న్యూస్:**



నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ.. ప్రజలలో దైవభక్తి పెంపొందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై..ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి





### జిల్లా కలెక్టర్.....హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి/ కొమురవెల్లి, మేజర్ న్యూస్......**

ఈ నెల 14 న పాఠశాలకు సెలవు కావడంతో ఆకతాయిలు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించి పాఠశాల యొక్క మరుగుదొడ్ల డోర్లు, ఎలెక్ట్రికిసిటీ మీటర్ మరియు వైర్, తాగునీటి టాప్ లు ఇతరత్ర సామాగ్రిని ధ్వంసం చేసిన సంఘటన కొమురవెల్లి మండల పరిధిలోని గురువన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొంది. జిల్లా కలెక్టర్ హైమావతి సోమవారం రోజున పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాల సామాగ్రిని ధ్వంసం చేయడం ఎవరనే విషయాలను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులతో కలిసి ఆరా తీశారు. తక్షణమే డ్యామేజ్ అయినవి అన్ని రిపేర్ చేయిస్తామని తెలిపారు. ధ్వంసం చేసిన వారిపై పోలీస్ కేసు నమోదు చేసి ఇలాంటి దుశ్చర్య కి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఎలాంటి ఆధారాలు దొరికినా పోలీస్ అధికారులకు తెలపాలని పాఠశాల మరియు అధికారులకు తెలిపారు. చుట్టు సిసి కెమెరాలు పెట్టించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పాఠశాలకు సంబంధించిన ఎలెక్ట్రికిసిటీ కనెక్షన్, పర్నిచర్ ఇతరత్ర ఏ వస్తువు కూడా బయట ఉంచకుండా లోపల భద్రపరిచి తాళం వేసేలా ఉండాలని ప్రిన్సిపల్ కి సూచించారు. జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసులతో శిక్షిస్తామని తెలిపారు.



## పోలింగ్ స్టేషన్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్ లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి హైమావతి తెలిపారు. మూడవ విడత ఎన్నికలు జరిగే పోలింగ్ స్టేషన్లను సోమవారం రోజున క్షేత్ర స్థాయిలో ఆమె పరిశీలించారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమాలవళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్, ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటివసతి ఇలా ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు కావున వెబ్ కాస్టింగ్ కు పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని లైవ్ వెబ్ కాస్టింగ్ కొరకు నెట్ కనెక్షన్ ఉండే విదంగా చూసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ లో కౌంటింగ్ సెంటర్ కౌంటింగ్ సెంటర్ లో సౌకర్యంగా ఉండేలా పెద్ద గదిని ఎంచుకోవాలని ఆయా ఏంపిడిఓ లను ఆదేశించారు. పోలింగ్ అధికారులకు నేడు సాయంత్రం డిన్నర్, పోలింగ్ రోజు బ్రేక్ ఫాస్ట్, లంచ్, టీ ఇతరత్ర సదుపాయాలు అందించాలని పంచాయతీ కార్యదర్శి లను ఆదేశించారు. ఓటర్ స్లిప్ పంపిణీ 100 శాతం చెయ్యాలని బిఎల్ఓ లను ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు ఎవ్వరికి కూడా ఫోన్ అనుమతి లేదని చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో, ఎంపీఓ, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రెటరీ తదితరులు ఉన్నారు.

# మండలవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లు వీరే

**రాయకోడ్, సూర్య మేజర్ న్యూస్**






14వ తేదీ ఆదివారం నాడు జరిగిన రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రాయికోడ్ మండలంలోని గ్రామాల వారిగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు రాయికోడ్ బలమ్మొళ్ల రాధాతుకారం, రాజశేఖర్ గౌడ్ ( కుస్నూర్ ఏకగ్రీవం) రమాదేవి (ధర్మపూర్), రామారావు (దౌల్తాబాద్), అబిబాబి(మటూర్),లక్ష్మణ్ రావు పాటిల్ (మొరగ్గ ),అశ్విని సంగమేశ్వర్ పాటిల్ (మహ్మదాపూర్), లక్ష్మణ్(మహాబాత్ పూర్),చరణ్ కుమార్ (అల్లపూర్),మల్లమ్మ(కోడూరు),తిరుమల నవీన్ కుమార్ (జాంబిగి కె), గురుదాస్ (నగ్వార్), విజయలక్ష్మినరేష్ (ఖంజమాల్ పూర్), నర్సింలు (హుల్గెరా),మొగులయ్య(ఇందూర్),వై.నర్సింలు (శంశోద్దీన్ పూర్),శాభానానాజ్ (మామిడి పల్లి),రాధిక(నల్లంపల్లి),ఈశ్వరమ్మ (ఎనికేపల్లి), నాగేశ్వరరావు (షాపూర్),నవనీత(నాగన్‌పల్లి), పెద్ద గొల్లలక్ష్మీ (ఔరంగానగర్),మారుతి(సిరూర్),మనోహర్ పాటిల్ (పంపాడ్), తమ్మలిరాజు (ఇటికేపల్లి), శ్రావణినిరంజన్(సింగీతం),కాశీ బస్వరాజ్ పాటిల్(రాయిపల్లి సి),తుల్జమ్మ హన్మంతు (హస్నాబాద్), సంగారెడ్డి (యూసుఫ్ పూర్),గట్లోళ్ల మమత(సంగపూర్),కాపు ఊర్మిళశ్రీనివాస్ రెడ్డి(కర్చల్),కీ,, శే,,-చాల్కి రాజు(పిప్పడ్ పల్లి) అభ్యర్థులు గెలుపొందారు.

# గంజాయి కేసులో నలుగురికి పదేళ్ల జైలు శిక్ష..

## ఒక్కొక్కరికి రూ. లక్ష జరిమానా.

**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి....**

2019లో 160 కేజీల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ సంగారెడ్డి ఎక్సైజ్ సిబ్బందికి పట్టుబడిన నలుగురికి సోమవారం అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్ట్రేట్ పదేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూపాయల లక్ష జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు. వివరాల్లోకి వెళితే 2019లో 160 గంజ్ కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తున్నటువంటి పోలగోని నిఖిల్, పవర్ శ్రీనివాస్, పవర్ సంతోష్, రాథోడ్ శ్రీకాంత్ లు అరెస్ట్ చేశారు. ఈ కేసును సీఐలు మోహన్ కుమార్, రమేష్ రెడ్డి, ఎస్సైలు రాజు,కేఎం విశ్వనాథులు పట్టుకున్నారు. నిందితులను గంజాయిని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ సిఐ గా మధుబాబు కేసు నమోదు చేసి షార్జ్ షీట్ వేశారు. ఈ కేసులో పూలగోని నిఖిల్ నల్లగౌండ, పవర్ శ్రీనివాస్, పవార్ సతీష సంగారెడ్డి, రాథోడ్ శ్రీకాంత్ బీదర్ కర్ణాటక చెందిన నలుగురికి పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు న్యాయమూర్తి వెలువరించారని రాజేశ్వర్ పబ్లిక్ పాసిక్యూటర్ తెలిపారు. గంజాయి కేసులో నలుగురికి పదేళ్లపాటు జైలు శిక్ష పడడా నికి పనిచేసిన ఎక్సైజ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవ్వాస్ ఖాసీం మెదక్ డిప్యూటీ కమిషనర్ జై హరికిషన్ సంగారెడ్డి ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాసరావు లు అభినందించారు.



# రేపు మూడో విడత ఎన్నికలు

**ఏర్పాట్లు చేస్తున్న అధికారులు**
**ఓటర్లను ప్రలోభాలకు గురి చేయొద్దు**
**క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకోండి**
**ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా తమకు సహకరించండి**
**హద్నూర్ ఎస్ఐ సుజిత్**

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 17న జరగనున్న సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల నిబంధనలు పాటించడంతో పాటు ఓటర్లకు అవి ఇస్తం.. ఇవి ఇస్తం తమకు ఓటు వేసి గెలుపించాలని ప్రలోభాలకు గురి చేయొద్దని అభ్యర్థులకు అధికారులు సూచిస్తున్నారు. కాగా గ్రామ పంచాయతీ ఎన్నికలు దృష్ట్యా, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రజలు కింది మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని హద్నూర్ ఎస్ఐ సుజిత్ పలు సూచనలు చేశారు.

**మార్గదర్శకాలు ఇవే..**

- ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, గ్రూప్ తగాదాలు, ర్యాలీలు, అల్లర్లు జరుగకుండా పోలీసులకు సహకరించాలి.- ప్రతీ పోలింగ్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 163 భారతీయ నాగరిక సుర్క్షా సంహిత(144 సెక్షన్) ప్రకారం 4 గురు అంతకంటే ఎక్కువగా గుమి కుడి ఉండరాదు.- ఎవకరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. డబ్బు , మద్యం , బహుమతులు పంపిణీ నిషేధం.- ప్రతి ఓటర్ తన ఇష్టమైన అభ్యర్థికి ఎటువంటి ఒత్తిడి లేకుండా ఓటు వేయాలి.- ఓటర్లను బెదిరించడం, బలవంతం చేసి ఓటు వేయించుకోవద్దు-- మూడో దశ పంచాయతీ ఎన్నికల ప్రచారం సోమవారం 5గంటలకు ముగిసింది. కావున తరువాత అభ్యర్థులు ప్రచారాలు చేయొద్దు, పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకరం నేరం.- పోలింగ్ స్టేషన్ వద్ద ఓటు వేసే సమాయంలో మొబైల్ ఫోన్లు, పార్టీ చిహ్నాలు, పార్టీ రంగు కండువాలు, ఇతర ప్రచార సాధనాలు తీసుకెళ్లరాదు. 100 మిటర్స్ దూరంలో గుంపులు గుంపులుగా ఉండకూడదు. మీ వాహనాలను 200 మీటర్స్ దూరంలో రోడ్డు పక్కన పార్క్ చేయాలి.- 200 మీటర్స్ దూరంలో ఒక చిన్న టెంట్, 1 టేబుల్, 2 కుర్చీలు ప్రతి అభ్యర్థి తరపున ఓటర్ స్లిప్స్ పంచాలి తప్ప ప్రచారం చేయడానికి కాదు అని తెల్సుకోవాలి. అక్కడ పార్టీ గుర్తులు, పంప్లెట్స్, ఫ్లెక్సీలు ఉండకూడదు.- క్యూలో నిలబడి శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.-



50,000 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు తమ వెంట తీసుకెళ్లకూడదని, తీసుకెళ్తే మాత్రం వాటికి సంబంధించిన పత్రాలు తప్పని సరిగా ఉండాలి. లేకుండా వాటిని సీజ్ చేస్తాం.- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారి గురించి, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే తమకు సమాచారం అందించాలి. ఏమైనా ఇబ్బందులు ఉంటే 100 లేదా హద్నూర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి.- ఎన్నికల ఫలితాల తరువాత సంబరాలు, బాణసంచా, ర్యాలీలు, భారీ సమావేశాలు పోలీస్ అనుమతి లేకుండా నిర్వహించరాదు.- ప్రజలందరూ పోలీసులకు పూర్తి సహకారం అందించి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించడానికి ముందుకు వచ్చి పోలిసు వారికి సహకరించాలని కోరుకుంటున్నాం.

# ప్రజల విశ్వాసమే కొలమానం అభివృద్ధికి కృషి




## తాసిల్దార్ అశోక్

**కొండాపూర్ మేజర్ న్యూస్**

గుంతపల్లి గ్రామ సర్పంచ్ అనంత్ రెడ్డి, సైదాపూర్ గ్రామ సర్పంచ్ రాధిక రామా గౌడ్‌లు నూతనంగా ఎన్నికైన సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాసిల్దార్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.గ్రామ ప్రజలు తమపై నమ్మకంతో గెలిపించిన నేపథ్యంలో భూ సంబంధిత సమస్యలు ఉంటే పరిష్కరించాలని సర్పంచులు తాసిల్దార్‌ను కోరారు. తాసిల్దార్ అశోక్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న భూ సంబంధిత సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు నమ్మి ఓటు వేసినందుకు ప్రజాస్వామ్యబద్ధంగా ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేర్చాలని, ప్రజలకు కావాల్సిన పనులు చేసి అభివృద్ధి కోసం సహకరించాలన్నరు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ ఫర్టిలైజర్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు రామా గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ వినయ్, ఆర్ఐ రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# హుల్గేరా గ్రామ సర్పంచ్ గా గోల్ల నర్సింలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని హుల్గేరా గ్రామ సర్పంచ్ గా గోల్ల నర్సింలు ఘనంగా విజయం సాధించారు 202 ఓట్ల మెజారిటీతో ఆయన విజయం సాధించడం విశేషం నాకు ఓటేసి గెలిపించిన హుల్గేరా గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్మని స్పష్టం చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని ఆయన తెలిపారు

# మంత్రిని కలిసిన నూతన సర్పంచ్

**మునిపల్లి, మేజర్ న్యూస్ :**



ఇటివల జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలలో చిన్నచెల్మేడ గ్రామ సర్పంచ్ కా గెలుపొందిన రుద్ర గాయత్రి కృష్ణ రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామస్థులతో కలిసి పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా అండగా ఉంటు గ్రామ ప్రజలను సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాభివృద్ధికి తమ సహయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ ఉసేన్నగారి , రాములు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రుద్ర కృష్ణ, వార్డు మెంబర్లు, పెద్ది వీరన్న, మాటూరి జ్యోతి,లక్ష్మి, వీరయ్య స్వామి, దేవమ్మ, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# బొల్లారం మున్సిపాలిటీని శేర్ లింగంపల్లి జోన్ లో కలపాలి

**జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ను కలిసి విజ్ఞప్తి చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి**




**జిన్నారం మేజర్ న్యూస్:**

గ్రేటర్ బొల్లారం మున్సిపాలిటీ కూకట్ పల్లి జోన్ నుంచి తొలగించి శేర్ లింగంపల్లి జోన్ లో కలపాలని కోరుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సి. అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి లతో కలిసి బొల్లారం మున్సిపల్ బిజెపి శాఖ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సోమవారం నగరంలోని జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నాయకులతో కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ... బొల్లారం మున్సిపాలిటీని సమీపంలో ఉన్న శేర్ లింగంపల్లి జోన్ లోనే కలపాలని కోరారు. తద్వారా ప్రజలకు మెరుగైన పౌర సేవలు సత్వరంగా అందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నాగ్వర్ గ్రామ సర్పంచ్ గా గురుదాస్

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని నాగ్వర్ గ్రామ సర్పంచ్ గా గురుదాస్ ఘనంగా విజయం సాధించారు 196 ఓట్ల మెజారిటీతో ఆయన విజయం సాధించడం జరిగింది అని తెలిపారు నాకు ఓటేసి గెలిపించిన నాగ్వర్ గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్మని స్పష్టం చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి పూర్తి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని ఆయన తెలిపారు